ప్రజాశక్తి

బుధవారం 7 డిసెంబరు 2022

ఆదిత్యుని సన్నిధిలో మంచు లక్ష్మి

శ్రీకాకుళం అర్బన్ : సినీ నటుడు మోహన్‌బాబు కుమార్తె, నటి మంచు లక్ష్మి అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆలయ మర్యాదలతో ఆమెను స్వాగతించారు. ఆలయంలో స్వామి వారికి నిర్వహించే పలు సేవల్లో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆలయంలోని అనివెట్టి మండపంలో స్వామి వారి శేష వస్త్రాలను, జ్ఞాపికను ఆమెకు అందజేశారు.

నిందితులు ఉపయోగించిన కత్తి

దారుణ హత్య

రక్తపుమడుగులో రామశేషు మృతదేహం

- గార వైస్ ఎంపిపిని అంతమొందించిన దుండగులు
- కత్తితో ముఖంపై విచక్షణారహితంగా దాడి
- అక్కడికక్కడే కుప్పకూలిపోయిన రామశేషు



రామశేషు (ఫైల్ ఫోటో)

ఉదయం ఆరు గంటల సమయం.... ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా ఉంది. ఇంకా అప్పుడే చీకట్లు తొలగుతున్నాయి. అంతలోనే ముగ్గురు దుండగులు నంబరు ప్లేటు అక్కడకు చేరుకున్నారు. ఎప్పట్లాగే ఆ ప్రాంతానికి వచ్చిన గార వైస్ ఎంపిపి బరాటం రామశేషుపై తమ వెంట తెచ్చుకున్న కత్తితో ముఖంపై విచక్షణ రహితంగా దాడి చేశారు. తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే అతను కుప్పకూలిపోగా, కత్తిని అక్కడే పారేసి దుండగులు పరారయ్యారు. అటువైపు వెళ్తున్న స్థానికులు రక్తపుమడుగులో పడి ఉన్న వ్యక్తిని రామశేషుగా గుర్తించి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వైస్ ఎంపిపి హత్య వార్త దావానలంలా వ్యాపించడంతో తీవ్ర చర్చనీయాంశమైంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

గార మండలం వైస్ ఎంపిపి బరాటం రామశేషు (45) మంగళవారం దారుణ హత్యకు గురయ్యారు. గార మండలం దువ్వపేటలో అతను నిర్వహిస్తున్న గ్యాస్ గొడౌన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గార మండలం శ్రీకూర్మం గ్రామానికి చెందిన రామశేషు శ్రీకూర్మం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో గల దువ్వపేటలో గ్యాస్ గొడౌన్ ఉంది. ఉదయం ఆరు గంటల ప్రాంతంలో అక్కడకు వచ్చిన ఆయనపై ముగ్గురు దుండగులు కత్తితో ముఖంపై విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. నంబరు లేని ద్విచక్ర వాహనంపై ఒకరు హెల్మెట్, మరో ఇద్దరు మంకీ క్యాప్‌లు వేసుకుని వచ్చారు. హత్య చేసిన తర్వాత కత్తిని అక్కడే పడేసి పరారయ్యారు. హత్య వార్త సమాచారం తెలుసుకున్న పోలీసులు క్లూస్ టీమ్‌తో ఘటనా స్థలానికి చేరుకున్నారు. సిసి టివి ఫుటేజ్‌లను పరిశీలించారు భూ వివాదాలు, సెటిల్‌మెంట్‌లే హత్యకు దారి తీసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. గతంలోనూ ఈయనపై ఒకసారి దాడి జరిగింది. రామశేషు హత్యకు గురైన వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీగా అక్కడికి చేరుకున్నారు.

'ధర్మాన' అనుచరులుగా రామశేషు కుటుంబం

వైస్ ఎంపిపి రామశేషు తండ్రి బరాటం నాగేశ్వరరావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. వీరు రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అనుచరులుగా ఉన్నారు. 2019లో ఎన్నికల్లో శ్రీకూర్మం పంచాయతీలో ధర్మానకు మెజార్టీ తీసుకురావడంలో వీరు కీలకపాత్ర పోషించారని వైసిపి నాయకులు చెప్తున్నారు. స్థానిక ఎన్నికల్లో శ్రీకూర్మం పరిధిలో ఉన్న ఐదు ఎంపిటిసి స్థానాలూ కైవసం చేసుకోవడంలో వీరే ప్రధాన భూమిక పోషించారని చెప్తున్నారు.

పోలీసులు లోతైన విచారణ

రామశేషు దారుణ హత్యకు గురైన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలానికి చేరుకున్నారు. రామశేషు హత్యోదంతంపై పోలీసులు లోతైన విచారణ చేపట్టారు. బైక్‌పై వచ్చిన ఆ ముగ్గురు ఎవరై ఉంటారా అని ఆరా తీస్తున్నారు. శ్రీకాకుళం డిఎస్‌పి మహేంద్ర ఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన తీరును నాగేశ్వరరావు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. శ్రీకూర్మం అడ్డురోడ్డు ప్రాంతంతో పాటు ప్రధాన రహదారిలో ఉన్న చేసిన సిసి కెమెరాల పుటేజీని పరిశీలించారు. వీటితో పాటు అరసవల్లి గ్యాస్ గొడౌన్ ప్రాంతం వద్ద సిసి పుటేజీని పరిశీలించనున్నట్లు తెలుస్తోంది. సిసి కెమెరాల్లో ఎక్కడా బైక్‌పై ముగ్గురు వెళ్లిన దృశ్యాలు నమోదు కాలేదని సమాచారం. శ్రీకూర్మం నుంచి సముద్ర తీరం వెంబడి మొగదలపాడు వైపు గానీ బలివాడ వైపు గానీ వెళ్లి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

భూ వివాదాలే కారణమా?

రామశేషుపై గతంలోనూ హత్యాయత్నం జరిగింది. 2017 డిసెంబరులో శ్రీకూర్మం అడ్డురోడ్డు వైపు నడుచుకుంటూ వెళ ...న్న ఆయనపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. అప్పుడు ఆయన తప్పించుకున్నా ఈసారి మాత్రం తప్పించుకోలేకపోయారు. భూ వివాదాల్లో తలదూర్చడం, ఇతరత్రా వ్యవహారాలే హత్యకు కారణాలుగా స్థానికంగా చర్చ సాగుతోంది. శ్రీకూర్మం పంచాయతీ శెగిడిపేటలో భూముల వ్యవహారం, అదే పంచాయతీ తండ్యాలపేట సమీపంలో రోడ్డుకు ఆనుకుని ఉన్న మూడు ఎకరాల భూమి విషయంలో తలదూర్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కోణంలోనూ పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

నేడు అంత్య క్రియలు

మృతుని భార్య జయలక్ష్మి శ్రీకూర్మం ఉప సర్పంచ్‌గా పని చేస్తున్నారు. కుమారుడు శుభకర్ గుంటూరులో సిఎ చదువుతుండగా, కుమార్తె హసిని శ్రీకాకుళం నగరంలోని ఒక ప్రయివేట్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. రామశేషు అంత్యక్రియలు బుధవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంత్యక్రియలకు రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరు కానున్నారు.

రామశేషు మరణం తీరని లోటు

శ్రీకాకుళం అర్బన్ : గార వైస్ ఎంపిపి బరాటం రామశేషు మృతి తీరని లోటు అని కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి అన్నారు. నగరంలోని టౌన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి క్రియాశీలకంగా ఉన్న రామశేషు హత్యకు గురి కావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన మృతి నేపథ్యంలో విజయవాడలో ఈనెల 7వ తేదిన నిర్వహిస్తున్న జయహో బిసి గర్జనకు శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి ఎవరూ హాజరు కావడం లేదని తెలిపారు. రామశేషు అంతిమ యాత్రలో వైసిపి శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ జెడ్‌పిటిసి చిట్టి జనార్దనరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, అంబటి శ్రీనివాసరావు, కొణార్క్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఓటర్ల నమోదు పరిశీలకులు బాబు

ఓటర్ల నమోదులో
వాలంటీర్ల పాత్ర ఉండకూడదు

- 8 వరకు ఓటర్ల నమోదు గడువు
- ఓటర్ల నమోదు పరిశీలకులు ఎ.బాబు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఓటర్ల నమోదులో వాలంటీర్ల పాత్ర ఉండకూడదని ఓటరు నమోదు పరిశీలకులు ఎ.బాబు స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఓటరు నమోదు అధికారులు, సహాయ ఓటరు నమోదు అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదుకు ఈనెల 8వ తేదీ తుది గడువు అని తెలిపారు. అర్హత గల వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు సమయంలో తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అప్‌లోడ్ చేసి ఓటరుకు తెలియజేయాలని స్పష్టం చేశారు. అర్హత గల వారి పేర్ల నమోదు, అనర్హత ఉన్న వారిని తొలగించడంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ సిబ్బందికి ఈ బాధ్యతలు అప్పగించాలని తహశీల్దార్లను ఆదేశించారు. డబుల్ ఎంట్రీ, వయసు తక్కువ వంటి వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు నమోదు, తొలగింపు వంటి వాటిపై సందేహాలు, కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉంటే తన మొబైల్ నంబరు 9441412121తో పాటు ababu@ias.nic.in మెయిల్‌కు గానీ సంప్రదించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు అర్హత గల ఓటరు నమోదు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. ఒకే వ్యక్తి ఫోటోతో రెండు, అంతకంటే ఎక్కువ నమోదైతే, ఓటరు అంగీకారంతో ఒకటి ఉంచి మిగతా వాటిని రద్దు చేయాలన్నారు. బూత్ స్థాయి నుంచి ఓటర్ల నమోదుపై తహశీల్దార్లు, బూత్ స్థాయి అధికారులు సమీక్షించాలన్నారు. 18-19 మధ్య వయసున్న వారిపై దృష్టిసారించాలని సూచించారు. రాజకీయ పార్టీలు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఓటరు గుర్తింపుకార్డు, ఓటరు జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తులు పెట్టుకోవాలని తెలియజేయాలన్నారు.

జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు, మైగ్రేషన్ ఓటర్లు, కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలను కలెక్టర్, ఓటరు నమోదు జిల్లా అధికారి శ్రీకేష్ లాఠకర్ వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో 18-19 వయసు గల వారి నుంచి 20 వేల దరఖాస్తులను ఓటరు నమోదుకు స్వీకరించినట్లు తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమాల్లో వాలంటీర్లు పాల్గొంటున్నారని, వారిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఆధారాలు అందజేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి, ఓటరు నమోదు అధికారులు ఎ.రాజేశ్వరి, జి.జయదేవి, సీతారామ్మూర్తి, బి.శాంతి, వెంకట్రామన్, ఎఐఆర్‌ఒలు, వైసిపి నాయకులు రామకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎ.రవిబాబ్జీ, బి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి - పలాస, శ్రీకాకుళం అర్బన్

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని కాశీబుగ్గలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి మంగళవారం నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా పనిచేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, ఎఎంసి చైర్మన్ పి.వి సతీష్‌కుమార్, వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, కౌన్సిలర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి తోడ్పాటును అందించి స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ కొనియాడారు. నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు, సమ సమాజ నిర్మాణానికి నిరంతర పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డీడీ గడ్డెమ్మ, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పి.చంద్రపతిరావు, శ్రీను, ఆలిండియా దళిత రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కె.వేణు, ప్రధాన కార్యదర్శి వై.గురుమూర్తి, బిసి నాయకులు బాడాన దేవభూషణరావు, కళింగ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పొట్నూరు సూర్యం, వంజరాపు రాజులు, శీర రాజేశ్వరి, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు పోతల దుర్గారావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖలో హోంగార్డులు కీలకం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

పోలీసు శాఖలో హోంగార్డుల విధులు చాలా కీలకమని ఎస్‌పి జి.ఆర్ రాధిక అన్నారు. 60వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవాన్ని ఎచ్చెర్లలోని ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు మైదానంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పరేడ్ కమాండర్ హోంగార్డు శశికుమార్ ఎస్‌పికి గౌరవ వందనం సమర్పించారు. శాంతికి చిహ్నంగా పావురాలను గాల్లోకి విడిచిపెట్టారు. హోంగార్డుల ప్లాటూన్లు నిర్వహించిన పరేడ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1965లో హోంగార్డు వ్యవస్థ ప్రారంభమైందని, ప్రస్తుతం 739 హోంగార్డులు జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హోంగార్డుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. హోంగార్డులకు ఇచ్చే గౌరవ వేతనం తక్కువైనా, పోలీసు సిబ్బందితో పాటు సమానంగా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రకృతి వైపరీత్యాల్లో, శాంతిభద్రతల పరిరక్షణలో రాత్రి గస్తీలతో పాటు పలు వివిపిల బందోబస్తు విధుల్లో సమయపాలనతో విధులు నిర్వర్తించి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జెడి వి.ఎన్ మణికంఠ, ఎఎస్‌పి టి.పి విఠలేశ్వరరావు, డిఎస్‌పిలు ఎస్.బాలరాజు, జి.శ్రీనివాసరావు, సిహెచ్.ప్రసాదరావు, ఆర్‌ఐలు ప్రదీప్, ఉమామహేశ్వరరావు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ఆక్వా సాగుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాలో ఆక్వాకల్చర్ మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా, డివిజన్ స్థాయి ఆక్వా కల్చర్ కమిటీలతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఆక్వా సాగు చేస్తున్న రైతులు చెన్నైలోని కోస్టల్ అక్వాకల్చర్ అథారిటీలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలా నమోదు కాని చెరువులను తొలగించే వీలుంటుందన్నారు. చెన్నైలో జాతీయ హరిత ట్రిబ్యునల్ స్పెషల్ బెంచ్ ఆదేశాల మేరకు జిల్లాలో అనుమతి లేకుండా 1401 ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్న 464 మంది రైతులను గుర్తించామని తెలిపారు. వారంతా కోస్టల్ అక్వాకల్చర్ అథారిటీ నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణ చేసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో 2,953 ఎకరాల్లో ఆక్వా సాగవుతోందని, అందులో 1,552 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. మిగిలిన 1401 ఎకరాల్లో రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమ పద్ధతిలో సాగు చేస్తున్నట్లు తెలిపారు. వారిపై సంబంధిత మండలాల తహశీల్దార్లు నివేదికలు అందజేయాలన్నారు.

రిజిస్ట్రేషన్ ఉన్న వారికి మాత్రమే రాయితీలు వర్తిస్తాయని, అందుకే రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ పి.వి శ్రీనివాసరావు తెలిపారు. ఐదు హెక్టార్ల కన్నా తక్కువ విస్తీర్ణం గల రైతుల దరఖాస్తులను డివిజనల్ స్థాయి కమిటీ ఆమోదంతో కోస్టల్ అక్వాకల్చర్ అథారిటీ, చెన్నై వారికి నేరుగా పంపాలన్నారు. ఐదు హెక్టార్ల పైబడి విస్తీర్ణం గల రైతుల దరఖాస్తులను జిల్లా కమిటీ ద్వారా కోస్టల్ అక్వాకల్చర్ అథారిటీకి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి జి.హారిక, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, పలాస ఆర్‌డిఒ సీతారామ్మూర్తి, రెవెన్యూ, మత్స్యశాఖ, అటవీ, ఇరిగేషన్, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

బిసిల వంచన ప్రభుత్వం

ప్రజాశక్తి - ఆమదాలవలస

బిసిలను మోసగించిన ప్రభుత్వంగా వైసిపి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ విమర్శించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు టిడిపి శ్రేణులతో కలిసి మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బిసిలను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. చేతివృత్తులను ప్రభుత్వం నాశనం చేసిందని ధ్వజమెత్తారు. సబ్‌ప్లాన్ నిధుల నుంచి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు దగాకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 217 జిఒను రద్దు చేసి బిసిలకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ రామారావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, నూకరాజు, ఆనెపు రామకృష్ణ, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షులు తమ్మినేని సుజాత, బలగ శంకర భాస్కర్, బోనెల అప్పారావు, అన్నెపు భాస్కరరావు, సర్పంచ్‌లు బొడ్డేపల్లి గౌరీపతి, సనపల చెల్లంనాయుడు, గొండు రమణ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించిన టిడిపి నాయకులు

తుపాను కేంద్రాల మరమ్మతులకు చర్యలు

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

తుపాను కేంద్రాల మరమ్మతులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని తుపాను కేంద్రాల మరమ్మతులపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపానుల కేంద్రాల నిర్వహణకు కొంత నిధులను కేటాయించినట్లు తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే తహశీల్దార్లు గుర్తించాలని ఆదేశించారు. కార్పస్ ఫండ్‌గా ఒక్కో తుపాను కేంద్రానికి నిధులు మంజూరు చేసినట్లు డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ తెలిపారు. తుపాను కేంద్రాలు, తుపాను హెచ్చరికల కేంద్రాల ఎక్విప్‌మెంట్, సైరన్ల ఏర్పాట్లు చేయాలన్నారు.

మండలాల్లో అత్యవసర కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. మరమ్మతులు ఉంటే గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. తహశీల్దార్లు కోస్టల్ మండలాలపై దృష్టిసారించాలని సూచించారు. తుపాను కేంద్రాలకు అవసరమైతే అదనపు నిధులు పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. సమావేశంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, పలాస ఆర్‌డిఒ సీతారామ్మూర్తి, సిపిఒ లక్ష్మీప్రసన్న, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

12, 13న 'ఆశా' రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, పలాస

ఈనెల 12, 13 తేదీల్లో విజయనగరంలో నిర్వహించే ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల, రణస్థలం మండలం రావాడ, లావేరు మండలం మురపాక, పలాస మండలంలోని రెంటికోట పిహెచ్‌సి వద్ద యూనియన్ రాష్ట్ర మహాసభల పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా 12న విజయనగరం రైల్వేస్టేషన్ నుంచి ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్లకు నిర్దిష్ట పని గంటలు లేవని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. అలాంటి వారికి రోజూ మూడుసార్లు ఫేస్ మస్తర్ వేయాలనడం సరికాదన్నారు. ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లను సంతకాల పేరుతో సచివాలయాలు సబ్ సెంటర్లలో కూర్చోబెట్టడం, సంబంధం లేని పనులు చేయించడం, ఆన్‌లైన్ వర్క్ చేయాలని ఒత్తిడి చేయడం మానుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పనిచేయకపోతే అది ఆశా వర్కర్ తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆశా వర్కర్లకు పిఎఫ్ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభల్లో ఆశా వర్కర్ల సమస్యలపై చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించి ఆందోళనా కార్యక్రమాలను రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ పలాస మండల కార్యదర్శి ఎం.లావణ్య, నాయకులు కె.కాంతమ్మ, లక్ష్మి, స్వాతి, రమణమ్మ, వై.హేమలత, జి.రూపవతి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

సచివాలయం పరిశీలన

ప్రజాశక్తి - బూర్జ

సచివాలయ సిబ్బంది పని పద్ధతులు మార్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఎపిడిడిసిఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్, ఓటరు నమోదు పరిశీలకులు ఎ.బాబు అన్నారు. మండలంలోని పాలవలస సచివాలయం, రైతుభరోసా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ నవీన్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తహశీల్దార్ రమణరావును ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ బి.శాంతి, డిప్యూటీ తహశీల్దార్ సంతోష్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

12న ప్రెస్ అకాడమీ సదస్సు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

'జర్నలిజం మౌలిక సూత్రాలు, విలువలు, ప్రమాణాలు' అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యాన ఈనెల 12న అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఉదయం 11 గంటలకు ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించే సదస్సులో పాల్గొన్న పాత్రికేయులకు పార్టిషిపేషన్ ధ్రువపత్రాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు.

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ సదస్సుకు హాజరు కానున్నారని తెలిపారు. వీరితో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొనున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సదస్సుకు హాజరు కావాలని కోరారు.

టెండర్ నోటీసు

విషయం:- ఇచ్ఛాపురం పురపాలక సంఘములో 14వ ఆర్థిక సంఘ పనులు గూర్చి టెండర్లు **ఇ-ప్రొకుర్మెంట్** ద్వారా ఈ క్రింది విదముగా పిలువబడుచున్నవి.

1. టెండరు నోటీసు నెం. 60/2017-18/E1, Dt.06.12.2022

మొత్తము పనుల సంఖ్య	-	68 (14వ ఆర్థిక సంఘం)
అంచనా విలువ రూ.	-	246.25 లక్షలు
బిడ్ డోన్ లోడింగు ప్రారంభం	-	తేదీ 09-12-2022 ది సాయంత్రం 5 గంటలకు
బిడ్ క్లోజింగు	-	తేదీ 24-12-2022 దీ సాయంత్రం 3 గంటలకు వరకు
బిడ్ రిసీవ్ ఆఖరి	-	తేదీ 24-12-2022 దీ సాయంత్రం 4 గంటలకు వరకు.
బిడ్ ప్రెస్ ఓపినింగ్	-	తేదీ 24-12-2022 దీ సాయంత్రం 5 గంటలకు వరకు

మిగిలిన వివరములకు https:www.e-procurement.gov.in నందు చూడగలరు. మరియు ఫోన్ నెంబర్లు 08947-231176 మరియు సెల్ : 9553296629 నందు సంప్రదించగలరు.

సం/-
కమీషనరు
ఇచ్ఛాపురం పురపాలక సంఘం

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE FOR PROHIBITION AND EXCISE COURT CUM JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I.A 138/2022 IN OS 180/2014

Between: **Madugula Ramana babu** --Petitioner/Plaintiff
And: **Malipeddi Sai Baba and Others** --Defendant/Respondent

R.1 Madugula Suryaprakash Rao 5/o Satya Rao, Works APSRTC,R/o Alli nagaram, Etcherla Mandalam, Srikakulam District.
R2. Madugula Srinivasa Rao S/o Satya Rao,PrivateEmployee,R/o Allinagaram Etcherla Mandalam, Srikakulam District.
R3.Pommina Jyothi alias Chinnammadu W/o Thaviti Raju R/o Budithi Village, Saravakota Mandalam, Srikakulam District. --- Proposed Respondants 4,5 and 7

ఇందు మూలంగా తెలియజేయనది ఏమనగా పై నంబరు గల **OS 180/2014** లు మీ నోటీసు నిమిత్తం **తేది. 12.12.2022**న వాయిదా అయి వున్నది. కావున పై నంబరు గల దావాలో మీకు ఎటువంటి ఆక్షేపనలు ఉన్న యడల పై కోర్టు ఎదుట వకీలు ద్వారా తెలియజేసుకొవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తిర్మానించడమగునని ఇందు ములంగా తెలియచేస్తున్నాను.

Byri Damodara Rao,
Advocate ,Srikakulam
Cell No.9440112710

అట్రాసిటీ కేసుపై డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి - కొత్తూరు

విచారణ చేస్తున్న డిఎస్‌పి

మండలంలోని మెట్టూరులో అట్రాసిటీ కేసుపై డిఎస్‌పి విజయ్‌కుమార్ మంగళవారం విచారణ చేపట్టారు. మెట్టూరు బిట్-1కు చెందిన హద్దుబంగి మోహనరావు సంకిలి నిర్వాసితుడు. ప్రభుత్వం తనకు ఇచ్చిన 5 సెంట్ల భూమి ఇచ్చింది. ఆయన ప్లాట్ పక్కన ప్రభుత్వ భూమి సెంటున్నర మెయిన్‌రోడ్డుకు ఆనుకొని ఉంది. తన స్థలంతో పాటు, ఖాళీగా ఉన్న స్థలంలో మట్టి వేసి చదును చేస్తున్నాడు. వైసిపి జిల్లా కార్యదర్శి బుర్లే శ్రీనివాసరావు, పోతల లోకేష్ పనులు అడ్డుకున్నారు. కులం పేరుతో దూషించారు. దీంతో మోహనరావు పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ గోవింద్ కేసు నమోదు చేశారు. అయితే మోహనరావుపై లోకేష్ చిన్నానకు చెందిన స్థలంలో మట్టి వేస్తుండగా ప్రశ్నించినందుకు వివాదం జరిగిందని, తనకు రక్షణ కల్పించాలని పోలీసులకు తిరిగి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్‌సిఎస్‌టి సెల్ డిఎస్‌పి విజయకుమార్ మంగళవారం ఇళ్ల స్థలం వద్దకు చేరుకొని విచారణ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు సిఐ ఆర్.వేణుగోపాలరావు, ఎస్‌ఐలు ఉన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

ప్రజాశక్తి - పొందూరు

మాట్లాడుతున్న సన్యాసినాయుడు

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసి నాయుడు అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జునైద్ అహమ్మద్ మౌలానా ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కింతలి పిహెచ్‌సిలో గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షల నిషేద చట్టంపై అవగాహన కల్పించారు. ఈయన మాట్లాడుతూ బాలికలపై వివక్ష లేకుండా సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యవృత్తి ఎంతో ఉన్నతమైనదని, మనిషి ప్రాణాలను కాపాడే మహత్తర అవకాశం దేవుడు వైద్యులకు, వైద్యశాఖలో పనిచేసే సిబ్బందికి కల్పించారని ఆయన అన్నారు. బాల, బాలికలిద్దరూ సమానమేననే భావం కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఎన్.మల్లేశ్వరి, శివశంకర్, న్యాయవాది ఇందిరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ఛార్జీలు పెంచాలి

ప్రజాశక్తి - పలాస

ఎంఇఒ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న గణపతి

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ పెరిగిన ధరలతో చాలా కష్టంగా మారుతోందని, ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం మండల అధ్యక్షులు పి.భూదేవి డిమాండ్ చేశారు. మంగళవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావుకు పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లించాలని, ప్రతి విద్యార్థికీ రూ.20 చొప్పున మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. గాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, హైస్కూల్ వంట నిర్వాహకులకు జీతాలు చెల్లించాలని కోరారు. వంట నిర్వాహనకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, వంట పాత్రలు అందించాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బి.శశిరేఖ, బి.బసంతి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పంచాయతీ అభివృద్ధికి ప్రణాళిక అవసరం

మాట్లాడుతున్న ఎంపిడిఒ రామారావు

ఇచ్ఛాపురం: గ్రామ పంచాయతీ అభివృద్ధికి పకడ్బందీగా ప్రణాళిక రూపొందించాలని ఎంపిడిఒ రామారావు పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో స్థితిగతులపై విశ్లేషణ, అవసరాల ప్రాధాన్యతలు, వనరుల సమీకరణలో గ్రామ స్థాయిలో వనరులపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో అభివృద్ధి ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఈ గ్రామ స్వరాజ్‌లో ప్రణాళిక అప్లోడ్ చేయాలని అన్నారు. అనంతరం వెల్ఫేర్ అసిస్టెంట్, ఉపాధి హామీ, వెలుగు సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ సెల్లా సుగుణ, ఎంపిపి బోర పుష్ప, కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, కె.మోహన్‌రావు, ఉప్పాడ రాజారెడ్డి పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

ఆమదాలవలస : పురపాలక సంఘం పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో సన్‌రైజ్ ఆస్పత్రి అధినేత బొడ్డేపల్లి సురేష్ ఆధ్వర్యంలో 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. బిపి, షుగర్ వ్యాధులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. 200 మందికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సన్ రైజ్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుని ప్రతిభ


విద్యార్థికి జ్ఞాపికను అందిస్తున్న కలెక్టర్

లావేరు: మండలంలోని మురపాక గ్రామానికి చెందిన వికలాంగుడు వడ్డి రాంబాబుకు జిల్లా స్థాయిలో నిర్వహించిన పాటల పోటీలో ప్రథమ బహుమతి లభించింది. నవంబరు 26వ తేదీన జిల్లాస్థాయిలో వికలాంగులకు క్రీడా పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. పాటల పోటీలో రాంబాబు ప్రథమ బహుమతిని, క్రికెట్‌లో ద్వితీయ స్థానాన్ని సంపాధించుకున్న రాంబాబుకు ఈ నెల మూడవ తేదీన 63వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపకను అందుకున్నారు.

ఎంపిడిఒకు ఫిర్యాదు

మెళియాపుట్టి: తమకు తెలియకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నారని దీనబంధుపురం గ్రామ పంచాయతీకి చెందిన ఉపసర్పంచ్ పలువురు వార్డు మెంబర్లు మంగళవారం ఎంపిడిఒ పి.చంద్రకుమార్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ పరిధిలోని గేదెల పోలూరు, డేగల పోలూరు, సవరకుడ్డబ, ఎగువ చింతపల్లి, పోలూరు రోడ్‌లో మరమ్మతుల నిమిత్తం ట్రాక్టర్‌తో మట్టి కంకర వేయుటం జరుగుతుందని, ఈ అభివృద్ధి పనులకు ఎటువంటి తీర్మానాలు, సమావేశాలు లేకుండా పనులు చేయడంపై ఫిర్యాదు చేశ్వారు. ఫిర్యాదు చేసిన వారిలో ఉప సర్పంచ్ గౌరీతో పాటు వార్డు మెంబర్లు మోహనరావు, పద్మ, సావిత్రి, పార్వతీ, పూర్ణమ్మ, తదితరులు ఉన్నారు.

'జయహో బిసి మహాసభ'కు నేతల పయనం

ఇచ్ఛాపురం: పయనమవుతున్న నాయకులు

ఇచ్ఛాపురం: విజయవాడలో బుధవారం నిర్వహించే జయహో బిసి మహాసభకు ఇచ్ఛాపురం నుంచి వైసిపి నేతలు, కార్యకర్తలు మంగళవారం పయనమయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ కొబ్బరి కాయకొట్టి వాహనాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి మహాసభకు నేతలు పెద్ద ఎత్తున బయలుదేరారు.

కొత్తూరు: జయహో బిసి మహాసభకు మండలంలోని వైసిపి నాయకులు ఆర్టీసీ బస్సులో బయలుదేరారు. పిఎసిఎస్ అధ్యక్షులు చాంతాడ సూర్యనారాయణ, ఎఎంసి ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, సర్పంచ్ ప్రతినిధి పి.లక్ష్మణరావు, తమ్మినాయుడు, నూకరాజు, ఆనందరావు, తదితరులు విజయవాడ వెళ్లారు.

అందరివాడు అంబేద్కర్

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

సంతబొమ్మాళి: అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న నాయకులు

ఇచ్ఛాపురంలో..

రాజ్యాంగ నిర్మాత, అందరివాడు అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అని పలువురు కొనియాడారు. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా వాడవాడల ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలేసి, నివాళులర్పించారు. ఆయన ఆశయాలు సాధించాలని కోరారు.

శ్రీకాకుళం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.వెంకటేష్, సింతు సుధాకర్, ఎస్.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని క్రాంతి భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బలగ రామారావు, ఎ.షణ్ముఖరావు, చిక్కాల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటి ఎంపిడిఒ కార్యాలయంలో, బెజ్జిపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో, కవిటి బస్టాండ్ కూడలి, ఇద్దివానిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల వద్ద అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలేసి, నివాళులర్పించారు. అణగారినవర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కర్రి గోపయ్య, సర్పంచ్‌లు పూడి లక్ష్మణరావు, ఎస్‌పి నారాయణస్వామి, బిప్రకాష్, కో-ఆప్షన్ మెంబర్ పాండవ శేఖర్, ఎంపిడిఒ పైలా సూర్యనారాయణరెడ్డి, ఎంఇఒ ధనుంజయమజ్జి, తదితరులు పాల్గొన్నారు.

పొందూరు వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం.సునీల్‌కుమార్ పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో రేగిడి గావరాజు, వైస్ ప్రెసిడెంట్ సీర రాము, పెద్దలు కోరుకొండ విజయకుమార్, రాంబిల్లి అప్పారావు, జవహర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి మండల పరిషత్ షాపింగ్ మాల్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి ఉమామల్లేశ్వరరావు పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ, బి.గోవిందరాజులు, బి.జడ్డన్న, ఉప్పాడ పూర్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి రోణంకి ఉమామహేశ్వరరావు, ఎంపిపి పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి హెచ్.గోవింద్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

నందిగాం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికి కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీరామ్మూర్తి, బాలకృష్ణారావు, జోగారావు, ఆర్.కూర్మారావు, జడ్యాడ జయరాం, దానయ్య, సోమేశ్వరరావు, కె.ఎర్రన్న, విష్ణు, ధనరాజ్, ఆర్.ధర్మారావు, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి డిసిఎంఎస్ చైర్‌పర్సన్ సుగుణ పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు సాంబశివరావు, దేవరాజు, శ్యామ్, లోహిదాస్, చంద్రశేఖర్, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు బి.శేషగిరి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు హెచ్.రామకృష్ణ, మట్ట పురుషోత్తం, రాము, కె.లవకుమార్, రెయ్యి ప్రతీష్‌చంద్, దమయంతి, బాలకృష్ణ, కామేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

గొడగల వీధిలో కెఎన్‌పిఎస్ ఆధ్వర్యాన డిటిఎఫ్ నాయకులు కోత ధర్మారావు, చల్లవానిపేటలో సమతా సైనిక్ దల్ జిల్లా కార్యదర్శి చల్లా రామారావు, టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ అంబేద్కర్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలేసి, నివాళులర్పించారు.

టెక్కలి ఆది ఆంధ్రావీధిలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు ఎన్.షణ్ముఖరావు, కొల్లి ఎల్లయ్య పూలమాలేసి, నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య రక్షణకు కృషి చేస్తామన్నారు. మతతత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పి.రామారావు, యర్ర వెంకటరావు, దాసరి వైకుంఠరావు, దేవాది గోపి, టి.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో డి.జయమ్మ, గుమ్మయ్య, రమేష్‌బాబు, టి.తిరుపతిరావు, సిర్ల ప్రసాద్, వి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జి సిగడాంలో ఎపిఎం కార్యాలయంలో ఎపిఎం రెడ్డి రామకృష్ణనాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంతబొమ్మాళి సచివాలయంలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ లక్ష్మి అప్పారావు, ఎంపిటిసి ప్రతినిధి దూబ వేణు, కె.నాగరాజు నివాళులర్పించారు. బోరుభద్రలో ఎంపిటిసి ప్రతినిధి చింతాడ చిన్నారావు, మాల నరసాపురంలో కె.అప్పారావు నివాళులర్పించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సీతానగరం ఎంపిపి స్కూల్‌లో ఎంఇఒ చిన్నవాడు, ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు హెచ్‌ఎం మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంచిలిలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమాల్లో బడియ నాగేశ్వరరావు, ఎన్.బాబురావు, సర్పంచ్‌లు గనప సింహాచలం, యారడి ఆనందరావు, వజ్జ మృత్యుంజయం, తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో అంబేద్కర్ విగ్రహానికి జెడ్‌పిటిసి టి.యశోద, ఎంపిపి ఎన్.దాస్ పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నగిరి ప్రభావతి, తడక జోగారావు, పి.కామేశ్వరరావు, మల్ల వెంకటరమణ, బెనర్జీ, నగిరి మోహన్‌రావు, నగిరి శరత్‌బాబు, చింత ప్రకాష్, శ్రీకాంత్, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

పలాస మండలం బ్రాహ్మణతర్లలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలేసి, నివా ళులర్పించారు. కార్యక్రమంలో గరుగు సింహాచలం, మెట్ట అప్పారావు, వడ్డీ యాదగిరి, తుంగాన దొరబాబు, సీమల రవణ, వైకుంఠరావు, తుంగాన కృష్ణారావు, జరజాన. గోపాల్, తుంగన నవీన్ సాయి, తుంగాన ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి మండలం పెద్దమడి గిరిజన బాలికల పాఠశాల ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి వైస్ ఎంపిపి సవర ఆదినారాయణ పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎల్.ముకుందరావు, జానకి, శ్యాంసుందర్, సిబ్బంది పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో..

టెక్కలిలో

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గుండ లక్ష్మీదేవి

కొత్తూరులో

రాజ్యాంగానికి వైసిపి తూట్లు

నివాళులర్పిస్తున్న కూన రవికుమార్

ఆమదాలవలస: అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సిఎం జగన్మోహన్‌రెడ్డి తూట్లు పొడుస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి, నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెట్టి రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు. వైసిపి ప్రాథమిక విద్యను అణగారిన వర్గాలకు దూరం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 6వేల పాఠశాలలను మూసివేశారని అన్నారు. కార్యక్రమంలో బి.అప్పారావు, రాడ విజయ్‌కుమార్, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, ఎం.రమేష్, తమ్మినేని విద్యాసాగర్, సుజాత, సదాశివుని వెంకటేశ్వరరావు, ఎండ అప్పలనాయుడు, అన్నెపు భాస్కరరావు, బొడ్డేపల్లి గోరీపతి, తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: అంబేద్కర్ సిఎం జగన్‌కు విజ్ఞానాన్ని, బుద్ధిని ప్రసాదించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలం రొట్టవలసలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలేసి, నివాళులర్పించారు. మూడున్నరేళ్లలో సాధించిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు శివ్వాల సూర్యం, గుర్రాల చిన్నబాబు, యండ రామారావు, బాన్న గురువులు, ఎం.మల్లేశ్వరరావు, రాయి రమణ, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సమావేశం

ప్రజాశక్తి - కవిటి

మాట్లాతున్న ఎంపిపి కడియాల పద్మ

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కవిటి మండల పరిషత్ సమావేశం మొక్కుబడిగా సాగింది. బుధవారం విజయవాడలో జరగనున్న బిసి గర్జన కార్యక్రమంలో నిమగ్నమైన నాయకులు మండల సమావేశంపై దృష్టి సారించలేకపోయారు. దీంతో ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశం మూడు, నాలుగు శాఖల సమీక్షతోనే ముగిసింది. ఈ సందర్భంగా బెలగాం ఎంపిటిసి ప్రతినిధి సంతోష్ పట్నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్లకు ఇప్పటికీ బిల్లులు చెల్లించలేదని, ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన హౌసింగ్ ఎఇ దీనిపై జనవరిలో జిఒ వచ్చే అవకాశం ఉందని, అది వచ్చిన వెంటనే లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. అంతరం ఐసిడిఎస్, ఉద్యానవన శాఖలు తమ ప్రగతిని వివరించాయి. సమావేశంలో ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్, వైస్ ఎంపిపిలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, ఎంపిడిఒ సూర్యనారాయణ, డిటి తమ్మినేని రామచంద్రరావు, ఎంఇఓ ధనుంజయ మజ్జి, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న లక్ష్మణరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వాహనదారులతో పాటు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరమని ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.లక్ష్మణరావు అన్నారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ప్రయాణం చేసేటప్పుడు ఆటో డ్రైవర్ పక్కన కూర్చోరాదన్నారు. డ్రైవర్‌కు లైసెన్స్ కలిగి ఉన్నాడో లేదో తెలుసుకోవాలన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్‌లో మాట్లాడడం వల్ల ప్రమాదాలు తప్పవన్నారు. సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలన్నారు.

కంచిలి: జాతీయ రహదారి, ప్రధాన కూడళ్ల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మంగళవారం మండలం పరిధిలోని బూరగాం, అంపురం, మకరంపురం కూడళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కూడళ్ల వద్ద చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. అందరి సహకారంతోనే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, స్థానిక మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సోంపేట: కొర్లాం జాతీయ రహదారి కూడలి వద్ద బారువ ఎస్ఐ వి.సత్యనారాయణ రోడ్డు ప్రమాదాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అనంతరం స్థానికులు, వాహన చోదకులతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను దగ్గర ఉంచు కోవాలన్నారు. తప్పనిసరిగా హెల్మెట్‌ను ఉపయోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపకూడదన్నారు. మైనర్ వ్యక్తులకు వాహనాన్ని ఇస్తే తల్లిదండ్రులు శిక్షకు గురికావాల్సి వస్తుందన్నారు. జాతీయ రహదారి కూడళ్ల వద్ద రోడ్లు దాటేటప్పుడు రెండు వైపులా గమనించి వెళ్లాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా పాటించడం వల్లే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బందితో పాటు స్థానిక మహిళ పోలీసులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

'ఆసరా'కు బయోమెట్రిక్ తప్పనిసరి

ప్రజాశక్తి - ఆమదాలవలస

బయోమెట్రిక్ చేస్తున్న సభ్యులు

వైఎస్ఆర్ ఆసరా మూడో విడతలో భాగంగా స్వయంశక్తి సంఘాల్లోని సభ్యులంతా తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయించుకోవాలని వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహజంచారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ సంఘాల్లో ఉన్న విఒఎల వద్ద బయోమెట్రిక్ స్కానర్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా పని చేయనట్లయితే, సంబంధిత వాలంటీర్ వద్ద బయోమెట్రిక్ పరికరాన్ని వాడుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం పారదర్శకంగా అమలు పరుస్తున్న పథకాల నుంచి లబ్ధి పొందడానికి, గ్రామ సంఘాల ద్వారా అప్పులు పొందడానికి, స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలను మంజూరు చేయడానికి, తప్పనిసరిగా బయోమెట్రిక్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు వివరించారు. చేయూతలో లబ్ధి పొందిన మహిళలు వారి కుటుంబ ఆదాయాన్ని మెరుగుపరుచుకోవడానికి, వారికి ఆసక్తి ఉన్న ఏ రంగంలోనైనా వ్యాపారం చేసుకోవడానికి, అవసరమైన పెట్టుబడికి సంబంధించి రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఆసక్తి ఉన్న గొర్రెల పెంపకందారులకు మేలు రకమైన గొర్రెలను యూనిట్ రూ.50 వేల చొప్పున కట్టిన వారందరికీ పంపిణీ చేయబడుతుందని తెలిపారు. వీటికి ఇన్సురెన్స్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు వివరించారు. వెటర్నరీ అధికారుల సూచనల మేరకు ఈ గొర్రెల పెంపకం లాభదాయకంగా ఉంటుందని, తక్కువ రోజుల్లో ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు రమణ, చంద్రరావు, సుభద్ర, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ క్లీనర్‌కు గాయాలు

ప్రజాశక్తి -కోటబొమ్మాళి

మండలంలోని పెద్ద బమ్మిది సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన దాసరి మాధవ్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. భీమవరం నుండి అస్సాంకు లోడుతో వెళ్తున్న లారీని పెద్ద బమ్మిడి సమీపంలో డ్రైవరు ఆపాడు. క్లీనరు మూత్ర విసర్జనకు వెళ్లి, తిరిగి వస్తుండగా శ్రీకాకుళం నుంచి టెక్కలి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన మాధవ్‌ను స్థానిక సిహెచ్‌సికి తరలించారు. ఎఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విశ్రాంతి ఎస్ఇ మృతి

రామ్మూర్తినాయుడు

శ్రీకాకుళం: ఆర్అండ్‌బి సూపరింటెండెంట్ ఇంజినీరుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన రాజాపు రామ్మూర్తినాయుడు(83) సోమవారం అర్ధరాత్రి మృతిచెందారు. ఆయన స్వగ్రామం సంతకవిటి మండలం మిర్తివలస. డిఇగా బాధ్యతలు చేపట్టిన ఈయన ఎస్ఇగా విశాఖలో ఉద్యోగ విరమణ పొందారు. మృతునికి కుమారుడు సుధాకర్ కంప్యూటర్ ఇంజినీరుగా అమెరికాలో స్థిరపడ్డారు. కుమార్తె ఉషశ్రీ ఉపాధ్యాయునిగా అల్లినగరంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈయన పాత శ్రీకాకుళం హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రస్తుతం నివసిస్తున్నారు. ఈయన అంత్యక్రియలు బుధవారం జరగనున్నాయి. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

భూమి పూజ చేస్తున్న రాజ్యలక్ష్మి

అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం 7వ వార్డులో రూ.2.50 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనరు రమేష్, వైస్‌చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి, కౌన్సిలర్లు మధుమూర్తి, బచ్చు జగన్, సుగ్గు ప్రేమ్‌కుమార్, పొన్నపువ్వుల తేజేశ్వరరావు, వైసిపి నాయకులు పిలక సంతోష్, లాభాల శంకర్‌కుమార్ పాల్గొన్నారు.

యాదవులపై దాడి అమానుషం

ప్రజాశక్తి - కవిటి

వైసిపి ప్రభుత్వం యాదవులపై చేయిస్తున్న దాడులు అమానుషమని టిడిపి బిసి సాధికార సమితి కో-కన్వీనర్ కొర్రాయి వాసుదేవ్ అన్నారు. ఇటీవల పుంగనూరు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ నివాసంపై దాడిచేసి ఇల్లు, కారు ధ్వంసం చేయడం హేయనీయమని ఆయన అన్నారు. 7న పుంగనూరులో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కడియాల వెంకటరావు, నర్తు దేవేంద్ర, బడకల ప్రసాద్, కొరికాన కర్మారావు, కొర్రాయి చంటి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాసుదేవ్

వైసిపి పాలనలో ప్రజలకు అవస్థలు

ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

ఇళ్ల నిర్మాణాలకు రూ.5 లక్షలు ఇవ్వాలి

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

జగనన్న కాలనీ లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని సిపిఐ నాయకులు చాపర సుందర్‌లాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వజ్రపుకొత్తూరు మండలం బెండిలో జగనన్న ఇళ్ల స్థలాలను సిపిఐ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు కట్టకపోతే స్థలం వెనుకకు తీసుకుంటామని ప్రభుత్వం, అధికారులు లబ్ధిదారును బెదించడం అన్యాయమని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి తాము ప్రభుత్వంలోకి వస్తే ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని చెప్పి పట్టణాల్లో సెంట్, గ్రామాల్లో రెండు సెంట్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. పంపిణీ సరిగా జరగలేదని, పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహించామని తెలిపారు. ఇళ్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేస్తామన్న మాటలు నీటిమీద రాతలయ్యాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ 1,80,000 చాలక నిర్మాణం చేయలేక అప్పులపాలై ప్రజలు రోదిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ వేణుగోపాల్, వి.ముకుంద, డి.ముకుంద, రవి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు .

'ఎంజిఆర్' ఆర్థికసాయం

మెళియాపుట్టి: మండలంలో సేకరాపురం గ్రామంలో గోక మౌనిక ఇటీవల అనారోగ్య కారణంతో మృతిచెందింది. ఆమె కుటుంబానికి సామాజిక వేత్త, టిడిపి నాయకులు మామిడి గోవిందరావు మంగళవారం రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. భవిష్యత్‌లో ఏ అవసరం వచ్చినా తనవంతు సాయం అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో పట్టుపురం ఎంపిటిసి ప్రతినిధి నంబాల వెంకటరావు, మాజీ సర్పంచ్‌లు మామిడి గంగాధర్, ఎస్.బాబూరావు, ఎంజిఆర్ యువసేన సభ్యులు ఎస్.తిరుపతిరావు, పి.శ్రీధర్, ఎ.పోలినాయుడు, బి.వెంకటరమణ, టి.రాజారావు, కె.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

పలాస: గార వైస్ ఎంపిపి బరాటం రామశేషును హత్యచేసిన వారిని శిక్షించాలని కళింగ కోమట్ల సంఘం పలాస మండల అధ్యక్షులు మల్లా కృష్ణారావు, పివి.సతీష్, టంకాల రవిశంకర్ గుప్త డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడారు. కళింగ కోమట్ల రాజకీయ ఎదుగుదల చూడలేక ఈ విధంగా భయభ్రాంతులకు గురి చేసి, జిల్లాలో ఎన్నడూలేని విధంగా హత్య చేయడం జిల్లా యావత్తు కళింగ కోమట్లను కలిచివేసిందని తెలిపారు. ఇటువంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా ఉండేందుకు నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో తాళాసు రామారావు, సింహాద్రి, శ్రీను, అశోక్, భార్గవ్‌కుమార్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన

బూర్జ: మండలంలోని పాలవలస గ్రామంలో మహిళా భద్రత, రోడ్ సేఫ్టీపై ఎస్ఐ అశోక్‌బాబు మంగళవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అన్ని విధాలుగా అవగాహన కల్పించుకొని, ఊరిలో చిన్నపాటి దొంగతనాలు కొట్లాటలు వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. మద్యం, జూదం ఆడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ జయంతి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఆమదాలవలస

జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఇదేమి ఖర్మ అని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మండలంలోని వంజంగిపేటలో మంగళవారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సర్పంచ్ పైడి లక్ష్మి ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. నిత్యావసర ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిరుద్యోగ సమస్య, రోడ్ల పరిస్థితి, తదితర అంశాలపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. నిత్యవసరాల ధరలను చూస్తే రోజురోజుకు పైకి పోతున్నాయని, విద్యుత్ బిల్లును చూస్తే షాక్ కొడుతోందని, చదువుకున్న పిల్లలు ఇతర రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం తరలిపోతున్నారని అన్నారు. గత ఏడాది ధాన్యానికి మద్దతుధర రాక బస్తా రూ.వెయ్యి చొప్పున దళారులకు అమ్ముకున్నామని, రాబోయే రోజుల్లో పంటలను పండించలేమని ఆయన వద్ద మహిళలు వాపోయారు. చంద్రబాబు హయాంలో ఇళ్లను నిర్మించుకోవడానికి రూ.2.50 లక్షలు ఇచ్చారని, వైసిపి వాళ్లు ఎన్నికలకు ముందు రూ.ఐదు లక్షలు ఇస్తామని ప్రచారం చేసి తీరా అధికారంలోకి వచ్చాక రూ.1,80,000లు మాత్రమే ఇవ్వడంతో చాలామంది ఇళ్లను నిర్మించడం మానేశామని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మద్యం నిషేధం అమలు చేస్తామని అధికారంలోనికి రాకముందు జగన్మోహన్‌రెడ్డి ప్రగల్భాలు పలికి నేడు ఆ మాటనే మరిచారని, నాసిరకం మద్యంతో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు. టిడిపి హయాంలో ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి ప్రజలకు అందిస్తే నేడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడుపుతూ రూ.కోట్లు ప్రజల నుండి కొల్లగొడుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షులు తమ్మినేని సుజాత, సనపల ఢిల్లేశ్వరరావు, తమ్మినేని చంద్రశేఖర్, సర్పంచులు బొడ్డేపల్లి గౌరీపతి, గొండు రమణ, చేపేన సత్తిరాజు, ఎండ అప్పలనాయుడు, బోనెల అప్పారావు, బొడ్డేపల్లి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పలాస: టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకు రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పని చేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మందస మండలం లోహరిబంద గ్రామ పంచాయతీలోని లోహరిబంద, గొల్లలపాలెం, ఎల్.కొత్తూరు గ్రామాల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ఈ సైకో ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ఇంతా అంతా కావన్నారు. ఇంటింటికీ తిరిగి తుగ్లక్ పాలన నుండి విముక్తి పొందాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతరావు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, బమ్మిడి కర్రెయ్య, బ్రి కోదండరావు, అందాల రామారావు, అందాల జోగారావు, మోహనరావు, ధర్మాన తవిటయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్రం అభివృద్ధి కావాలంటే వైసిపి అధికారం నుంచి పోవాలని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. నగరంలోని దమ్మలవీధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ప్రజలపై ధరల దరువు మోపిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి అటకెక్కిపోయిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జగన్ విఫలమయ్యారన్నారు. టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.

ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న రవికుమార్

గౌతు శిరీషకు పూలమాల వేస్తున్న వృద్ధురాలు

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేత

బిసి కులాలకు రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలంటూ టిడిపి ఆధ్వర్యాన శ్రీకాకుళం ఆర్‌డిఒ బి.శాంతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, రూరల్, గార మండల అధ్యక్షులు శిర రమణయ్య, ఎల్.రాధాకృష్ణ, నగర బిసి అధ్యక్షులు ఉంగటి రమణ తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: మండలంలోని బూరగాంలో ఎమ్మెల్యే అశోక్ ఆధ్వర్యాన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు నాయకులు ఇంటింటికీ తిరుగుతూ మూడున్నరేళ్ల వైసిపి పాలనలో జరుగుతున్న అరాచకాలు ఇవి అంటూ ప్రచారం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్‌ను నమ్మి అవకాశం ఇచ్చినందుకు ఇదా దుస్థితి అంటూ నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డ రాజేశ్వరి, అప్పారావు, మాదిన రామారావు, కామేష్‌రెడ్డి, బొడ్డ హరిబాబు, మాదిన ప్రదీప్, సన్నల కామేష్, రవికుమార్, జగదీష్ పట్నాయక్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని కిడిసింగిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సూరాడ మోహనరావు, పుచ్చ ఈశ్వరరావు, నర్తు దానేసు, దాసరి జేజేరావు, కర్ని రమణ, అంబటి రామకృష్ణ, ఎస్.చిట్టిబాబు, పి.సాంబమూర్తి, సైని బాలాజీ, ఎ.ఉమామహేశ్వరరావు, చంద్రశేఖర్, ఆకుల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'ఉపాధి'

ప్రజాశక్తి - కవిటి

అవసరం ఉండి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ 'ఉపాధి' కల్పిస్తామని కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు తెలిపారు. కవిటి పంచాయతీ పరిధిలోని చిన్న యర్రగోవిందపుట్టుగ గ్రామంలో సర్పంచ్ ఉపాధి హామీ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకూ గ్రామంలో జాబ్ కార్డులులేని 150మందికి కొత్తగా జాబ్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. అంతేకాకుండా మొదటి సారిగా గ్రామంలో రూ.5లక్షలతో ట్రెంచ్ వర్కు ఉపాధి పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూలీలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ఉపయోగించుకుని ఆర్థిక స్థిరత్వం పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ పాండవ శేఖర్, ఎంపిటిసి శంకర్ ప్రధాన్, వై.లక్ష్మి, డి.కమల, వైబెన్ను, దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

'జయహో బిసి' సభకు నేతల డుమ్మా

ఇచ్ఛాపురం: విజయవాడలోని జయహో బిసి మహాసభకు మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా వెళ్లారు. అయితే మున్సిపాలిటీకి సంబంధించి నేతలకు సరైన సమాచారం లేకపోవడం, సమన్వయ లోపం కారణంగా పలువురు నేతలు డుమ్మా కొట్టడం చర్చనీయాంశంగా మారింది. గత కొద్ది నెలలుగా మున్సిపాలిటీ వైసిపి నాయకత్వం పార్టీ కార్యక్రమాలకు అరకొరగా హాజరుకావడాన్ని పార్టీ పెద్దలు గమనిస్తున్నా సరి చేసే ప్రయత్నం చేయలేదు. ఇది చిలికి చిలికి గాలివానలా పార్టీకి పెద్ద నష్టాన్ని తెచ్చే ప్రమాదం ఉంది. విజయవాడ వెళ్లేందుకు పలువురు నేతలు ఆసక్తి చూపించలేదు. ఎన్నికల నేపథ్యంలో రానున్న కాలంలో అనేక రకమైన పార్టీ కార్యక్రమాలు నిర్వహించే ప్రణాళికలను పార్టీ సిద్ధం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో ఇలా ఉంటే మున్ముందు ఎలా ప్రజల్లోకి వెళ్లాలని సీనియర్లు వాపోతున్నారు.

దుకాణాలు తనిఖీ

సోంపేట: ప్లాస్టిక్ నిషేధం అమలులో భాగంగా ఇఒ హరికృష్ణ మంగళవారం పలు దుకాణాలను తనిఖీ చేశారు. కూరగాయల మార్కెట్, మెయిన్ రోడ్డులోని కిరాణా షాపులు, టిఫిన్ షాపులను తనిఖీ చేశారు. వ్యాపారులు ఉపయోగిస్తున్న పది కేజీల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకొని, వారికి జరిమానాలు విధించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు. ప్లాస్టిక్ వినియోగించవద్దని కోరారు.

తనిఖీలు చేస్తున్న ఇఒ హరికృష్ణ

నూతన పుస్తకావిష్కరణ

టెక్కలి రూరల్: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఈసిఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మునాయుడు మీసాల, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సిదంబరరావు కొరెడ్లలు 'పెర్ఫార్మెన్స్ అనాలసిస్ ఆఫ్ ప్యాచ్ యాంటెన్నాస్ ఫర్ యుడబ్ల్యుబి అండ్ ఎల్‌టిఈ అప్లికేషన్స్' అనే పుస్తకాన్ని నూతనంగా రచించారు. యూరప్ దేశానికి చెందిన లాంబర్ట్ అకడమిక్ అనే అంతర్జాతీయ పబ్లికేషన్‌లో ఈ పుస్తకం ప్రచురణ కాగా, ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తన ఛాంబర్లో మంగళవారం పుస్తక ప్రతిని ఆవిష్కరించారు. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ విభాగంలో పరిశోధనలు చేసే బిటెక్, ఎంటెక్, రీసెర్చ్ స్కాలర్లకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగ పడుతుందని డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. అత్యాధునిక ఆవిష్కరణలతో కూడిన సమాచారం విద్యార్థులకు ఈ పుస్తకం ద్వారా అందుబాటులోకి వచ్చిందని డైరెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ నూతన పుస్తకావిష్కరణలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డీన్ డి.ఆజాద్, రచయితలు ఎం.లక్ష్మునాయుడు, కె.చిదంబరరావు, తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహనా ర్యాలీ

ఇచ్ఛాపురం: పట్టణంలో మహిళా మండలి ఆధ్వర్యాన లింగ వివక్షపై వెలుగు కార్యాలయం నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహరంగా ఏర్పడి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డి.పార్వతి, సిసిలు రామకృష్ణ, మోహనదాస్, మోహిని, విష్ణుబాబు, విఒఎలు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీగా నిర్వహిస్తున్న సిబ్బంది